





DBRC
Dalit Bahujan Resource Centre

**ఆంక్షలు, కట్టుబాట్లు, సంప్రదాయాల నుండి**
**బాలికలను విముక్తులను చేద్దాం !**
**స్వేచ్ఛగా, సమానంగా, గౌరవంగా ఎదగనిద్దాం !!**

**అక్టోబర్ 11,**
**అంతర్జాతీయ బాలికా దినోత్సవం** సందర్భంగా..

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో

# బాలికల హక్కుల పరిరక్షణకై ప్రతిజ్ఞచేద్దాం!

"Our time is now - our Rights, our Future"

**2012 నుండి 2022 వరకు గల 10 సం॥ల కాలంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నాము. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అంతర్జాతీయ బాలికా దినోత్సవం గురించి గత 10 సంవత్సరాలలో, ప్రభుత్వాలు, విధాన నిర్ణేతలు మరియు సాధారణ ప్రజలలో బాలికలకు సంబంధించిన సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నాయి. దీని ఫలితంగా ప్రపంచ వేదికలపై బాలికలు తమ గళాన్ని వినిపించడానికి మరిన్ని అవకాశాలు పెరిగాయి. అయినప్పటికీ, బాలికల హక్కులపై అవగాహనా కార్యక్రమాలు, వారి సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు పరిమితంగానే ఉన్నాయి.**

బాలికలు తమ సామర్థ్యాన్ని నెరవేర్చుకోవడానికి అనేక సవాళ్లను ఇంకా ఎదుర్కొంటూనే ఉన్నారు. వాతావరణ మార్పు, COVID-19 మరియు మానవతా సంఘర్షణల యొక్క ఏకకాలిక సంక్షోభాల వల్ల వారి స్థితిగతులు దిగజారాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాలికలు తమ విద్యకు, వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి మరియు హింస లేని జీవితం గడపడానికి రక్షణ పరమైన సవాళ్లను ఎదుర్కొంటూనే ఉన్నారు. వైకల్యాలున్న బాలికలు అవసరమైన మద్దతు మరియు సేవలను పొందడంలో  అడ్డంకులను ఎదుర్కొంటున్నారు.

భారతదేశ పరిస్థితికి వస్తే, ప్రపంచంలో మహిళలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్న దేశాల్లో భారతదేశం మొదటి స్థానంలో ఉందని థామ్సన్ రాయిటర్స్ ఫౌండేషన్ ప్రకటించింది. 2011లో నిర్వహించిన ఇదే సర్వేలో భారతదేశం నాలుగో స్థానంలో ఉండగా, 2018లో ప్రథమ స్థానంలోకి వచ్చిందని సంస్థ వెల్లడించింది. మహిళలకు సంబంధించి మొత్తం ఆరు అంశాలకు సంబంధించి ఆయా దేశాల్లో నెలకొన్న ప్రమాదకర పరిస్థితిని బట్టి ర్యాంకులు ఇవ్వాలని సర్వేలో పాల్గొన్న వారిని కోరింది.

**అవి:**

♦ లైంగిక హింస ♦ సంస్కృతీ సంప్రదాయాలు ♦ మహిళల అక్రమ రవాణా
♦ లైంగికేతర హింస ♦ వివక్ష ♦ ఆరోగ్య పరిరక్షణ

**ఆడపిల్లను రక్షించుకుందాం-సృష్టిని కాపాడుకుందాం**

## జాతీయ నేర పరిశోధన సంస్థ 2021 నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో...

దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న నేరాలపై నేషనల్ క్రైమ్ రిపోర్ట్స్ బ్యూరో తాజాగా నివేదిక విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నివేదికలో సైబర్ నేరాలలో, మానవ అక్రమ రవాణాలో, ఆహార కల్తీలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం లో ఉండగా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 10వ స్థానంలో ఉంది. 2020లో నేరాల రేటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 8వ స్థానంలో ఉంది. గత సంవత్సరంతో పోలిస్తే 2021లో భారతీయ శిక్షాస్మృతి కింద నమోదైన నేరాలు రాష్ట్రంలో ఐదు శాతం తగ్గాయి . 2021 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐపిసి కింద 1,79,611 నేరాలు మరియు ప్రత్యేక మరియు స్థానిక చట్టాల కింద 42,588 నేరాలు నమోదయ్యాయి. మొత్తం మీద దేశంలో నమోదైన నేరాలలో రాష్ట్రం 4.9% నేరాలను నమోదు చేసింది.

### మహిళలపై జరిగిన నేరాలు

2020 తో పోలిస్తే 2021 లో 3.8 శాతం మహిళలపై నేరాలు పెరిగాయని ఎన్సిఆర్బి నివేదిక పేర్కొంది. 2021లో 1118 అత్యాచార కేసులు నవెూదుకాగా, 2021లో 1204 అత్యాచార కేసులు నమోదయ్యాయి. ఈ సంఘటనలో బాధితుల్లో 614 మంది 18 ఏళ్ల లోపు మైనర్ లే కావడం గమనార్హం.

### ఎస్సీ, ఎస్టీలపై దాడుల్లో 7వ స్థానంలో ఆంధ్రప్రదేశ్

NCRB ఇక ఎస్సీల పై 3.28 శాతం, ఎస్టీలపై 12 శాతం దాడులు పెరిగాయని, దళితులు గిరిజనులపై జరుగుతున్న దాడులలో ఆంధ్రప్రదేశ్ ఏడో స్థానంలో నిలిచిందని ఎన్సిఆర్బి నివేదిక పేర్కొంది.

### దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించిన కేసుల్లో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్

దళిత మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలిగించిన కేసులలో ఏపీ మొదటి స్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా దళిత మహిళలపై చోటుచేసుకున్న దాడులు 150 కేసులు కాగా, అందులో 83 కేసులు ఏపీ లోనే ఉండడం గమనార్హం.

### బాలికలు

2021లో ప్రతిరోజూ కనీసం 33 మంది బాలికలను కిడ్నాప్ చేసి బాల్య వివాహాల్లోకి నెట్టడానికి అపహరించబడ్డారని క్రైమ్ డేటా చూపించింది. 2020లో 785 కేసుల నుంచి 2021లో బాల్య వివాహాల నిషేధ చట్టం కింద నమోదైన కేసుల సంఖ్య 1050 అనగా 33.76 కు పెరిగింది.

గత సంవత్సరం భారతదేశంలో మానవ అక్రమ రవాణా (సెక్షన్ 370 మరియు 370A  IPC) కింద బాల కార్మికుల (నిషేధం & నియంత్రణ) చట్టం యొక్క 613 కేసులు మరియు 425 పిల్లల అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయి.

### బాలికల సంరక్షణ చట్టాలు:

**పోక్సో చట్టం- 2012 :** పద్దెనిమిదేళ్లలోపు పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయొచ్చు. నేరం రుజువైతే సాధారణ శిక్ష మొదలుకొని కఠిన కారాగార శిక్ష, జీవిత ఖైదు, మరణశిక్ష విధించొచ్చు. పన్నెండేళ్ల బాలికలపై అత్యాచారం చేసిన కేసులో ఉరిశిక్ష విధించేలా పోక్సో చట్టాన్ని సవరించారు.

**బాల్యవివాహాల నిరోధక చట్టం- 2006:** ఈ చట్టం ప్రకారం పద్దెనిమిదేళ్లలోపు బాలికలకు వివాహం చేయడం నేరం. బాల, బాలికలను వివాహం చేసుకున్న వ్యక్తులు, పెళ్లికి కారణమైన పెద్దలు, ఇరు కుటుంబ సభ్యులు ఈ చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు.

**బాలల న్యాయ పోషణ రక్షణ చట్టం- 2015:** ఈ చట్టం ద్వారా బాలికలు అవసరమైన రక్షణ, వసతి పొందవచ్చు.

**న్యాయసేవాధికార చట్టం-1987:** ఈ చట్టం ప్రకారం బాలబాలికలు న్యాయ సహాయం పొందటానికి అర్హులు.

**ఆర్టికల్-24:** పద్నాలుగేళ్ల పిల్లలను కర్మాగారాల్లో, గనుల్లో మరియు ఏ ఇతర అపాయకరమైన వృత్తుల్లో పని చేయించకూడదు.

**ఆర్టికల్- 30:** పిల్లలు ఆరోగ్యకరమైన వాతావరణంలో, గౌరవప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో అభివృద్ధి చెందడానికి అవకాశాలు కల్పించాలి.

**ఆర్టికల్-45:** బాలలకు ఉచిత నిర్బంధ విద్య.

అంతేకాక, బాధిత పిల్లలు లేదా వారి తరపున పెద్దలు ఎవరైనా **'నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్'** వెబ్ సైట్ లో నేరుగా ఫిర్యాదు చేయొచ్చు.

**"స్త్రీ లేకపోతే గమనం లేదు.**
**స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు.**
**స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు.**
**ఆడపిల్లను రక్షించుకుందాం..**
**సృష్టిని కాపాడుకుందాం"**

ఈ నేపథ్యంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలికల విద్య, ఆరోగ్యం, అభివృద్ధి, సాధికారత తదితర అంశాల పట్ల మన ఆలోచనల్లో, దృక్పదాల్లో, ప్రాధాన్యతల్లో మార్పుకోసం కోసం **అక్టోబర్ 11వ తేదీన** రాష్ట్రవ్యాప్తంగా **"బాలికల హక్కుల పరిరక్షణకై ప్రతిజ్ఞచేద్దాం"** కార్యక్రమంలో మహిళా సంఘాలు, స్వచ్ఛందసేవా సంస్థలు, పేరెంట్స్ కమిటీలు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాము.

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్, ఆంధ్రప్రదేశ్**

డోర్.నం. 4-16-25/6, బండ్లమూడి కాంప్లెక్స్, భారత్‌పేట, అమరావతి రోడ్, గుంటూరు. ఫోన్: 0863-2254271
e-mail: apdbrc@gmail.com   web: www.dbrcindia.org